# యువగర్జన వాయిదా?



బాబుతో నందమూరి కుటుంబీకులు

- కుదిరితే అక్టోబరు చివరిలో.. లేదంటే నవంబరులో
- అవినీతిపై ఉద్యమం.. వర్షాలే కారణం
- చంద్రబాబుతో నందమూరి కుటుంబ సభ్యుల భేటీ
- తారకరత్న పర్యటనలపై సంతృప్తి

హైదరాబాద్, న్యూస్‌టుడే: గుంటూరులో నిర్వహించతలపెట్టిన యువగర్జన సదస్సును నవంబర్‌కు వాయిదా వేయాలన్న ఆలోచనతో తెదేపా ఉన్నట్లు తెలిసింది. సినీ హీరో నందమూరి తారకరత్నను కూడా అత్యంత చురుగ్గా పార్టీ ప్రచారంలో ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. ఇప్పటికే కర్నూలు, గుంటూరుల్లో సభలు నిర్వహించిన తారక్‌ను.. బాలకృష్ణ రంగప్రవేశానికి ముందు.. అవసరమైతే మరిన్ని సభల్లో పాల్గొనేలా చేయాలన్న ఉద్దేశంతో ఉంది. బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రాం, తారకరత్నలు ఆదివారమిక్కడ తెదేపా అధినేత చంద్రబాబుతో భేటీ అయ్యారు. సుమారు రెండున్నర గంటలపాటు మంతనాలు జరిగాయి. అభిమానులు, పార్టీ కార్యకర్తల మధ్య సమన్వయం సాధించాలని నిర్ణయించారు. గుంటూరులో యువ గర్జన తేదీపై చర్చలు జరిగాయి. అక్టోబరు రెండో తేదీనుంచి అవినీతిపై ఉద్యమం ప్రారంభిస్తున్న దృష్ట్యా.. యువ గర్జనను నవంబరుకు వాయిదా వేస్తే ఎలా ఉంటుందన్న దానిపై చర్చ జరిగింది. అక్టోబరు నెలంతా ఉద్యమం సాగుతుందని, పైగా వర్షాలు పడే అవకాశం ఉన్నందున గర్జన నిర్వహణ ఇబ్బంది (మిగతా 2లో)